# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

శనివారం 3 జనవరి 2026




## మంత్రి శ్రీధర్ బాబుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన దమ్మని శ్రావణ్

**కుత్బుల్లాపూర్ జనవరి 2 (నినాదం)**

జిల్లా ఇంచార్జ్ మంత్రి డి శ్రీధర్ బాబు ను మేడ్చల్ మల్కాజ్గిరి డి.సీ.సీ ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ అందరూ ఆర్థిక అభివృద్ధి చెంది మంచి ఆరోగ్యంతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు బేకు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు జి బాలప్ప, బి రంగయ్య, జి. ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## డిప్యూటీ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన వాణి రెడ్డి

**కీసర, ఘట్కేసర్ సర్కిల్, జనవరి 02, (నినాదం)**

కీసర, ఘట్కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ గా వాణి రెడ్డి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసిన నాగారం మాజీ చైర్మన్ చంద్రారెడ్డి, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, నక్క కిషోర్ గౌడ్, రామక్కపేట రవీందర్ రెడ్డి, మెరుగు శ్రీనివాస్ రెడ్డి కలవడం జరిగింది.



## పరుస శ్రీనివాస్ యాదవ్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నేతలు

**కుత్బుల్లాపూర్, జనవరి 2 (నినాదం)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పరుష శ్రీనివాస్ యాదవ్ ను స్థానిక టిఆర్ఎస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తారా సింగ్, శివ నాయక్, భాస్కర్, తౌర్య నాయక్ తదితర నాయకులు పాల్గొన్నారు.




## బర్ధన్ ఆశయాల సాధన కోసం పోరాడుదాం

### సిపిఐ జాతీయ సమితి సభ్యులు యూసఫ్

**కుత్బుల్లాపూర్, జనవరి 2 (నినాదం)**

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి ఏ బి బర్ధన్ 10 వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం షాపూర్ నగర్ కార్యాలయంలో బర్ధన్ చిత్ర పటానికి పూలదండాలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బర్ధన్ 16 యేండ్ల వయసులోనే స్వతంత్ర పోరాటంలో పాల్గొని జైలు జీవితం గడిపిన పోరాటం యోధుడని పేర్కొన్నారు. మహారాష్ట్ర లో శాసనసభ్యులు గా గెలిచి అనేక సమస్యలను పరిష్కరించారాని అన్నారు. యుపిఏ ప్రభుత్వ హయాంలో మంత్రి వర్గం తీసుకోకుండా ప్రజల కు ఉపయోగ పడే విధంగా గ్రామీణ ఉపాధి హామీ పథకం,సమాచార హక్కు విద్య హక్కు లాంటి చట్టాలను తీసుకోరవడం లో ప్రముఖ పాత్ర వహించారాని వివరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్,మండలం సహాయ కార్యదర్శి హరినాథ్ రావ్,ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్,షాపూర్ నగర్ నాయకులు సుంకిరెడ్డి,రమేష్,గురప్ప,యాగంటి,అంజయ్య,సోమిరెడ్డి,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ వార్డ్ మెంబర్ ఫోరం అధ్యక్షురాలిగా బోయిని జల

**మల్లాపూర్, జనవరి 02 (నినాదం) :**



కోరుట్ల నియోజకవర్గం వార్డ్ మెంబర్ ఫోరం అధ్యక్షులుగా బోయిని జల ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర అధ్యక్షులు జక్కని పరంధాములు. నియోజకవర్గం ఇన్చార్జిగా నియమించడం జరిగింది. ఈ నియమకం తక్షణమే అమలుకు జరుగుతుందని మండలాల్లో కమిటీలు వేసి అవార్డు మెంబర్ ఫోరంను బలపేతం చేసి వారి హక్కులకై నిరంతరం కృషి చేయవలసిందిగా తెలియపరుస్తున్నామన్నారు. ఈ వార్డ్ మెంబర్ ఫోరం రిజిస్ట్రేషన్ కాబడినది ఇది పార్టీలకతీతంగా పనిచేస్తుందని పరంధాములు తెలిపారు.

# వాకర్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 304 కరీంనగర్ జిల్లా కేబినెట్ ప్రమాణ స్వీకారం

### జనవరి 4న జరిగే ప్రమాణ స్వీకార కరపత్రం విడుదల చేసిన వాకర్స్ ప్రతినిధులు

**కరీంనగర్, జనవరి 2(నినాదం)**



నడవండి నడిపించండి ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదంతో విశాఖపట్నం కేంద్రంగా 1986 సంవత్సరంలో వాకర్ ఇంటర్నేషనల్ సంస్థ స్థాపించబడినది దీని పరిధి కింద ఇటీవల కరీంనగర్ జిల్లా కేంద్రంగా12వా జిల్లాగా నూతనంగా ఏర్పడిన 304 డిస్ట్రిక్ట్ వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ అన్నమనేని సుధాకర్ రావు, ఎల్ క్ట గవర్నర్ గుడిపాటి రమణారెడ్డి ఆధ్వర్యంలో జరిగే దాదాపు 40 మంది కేబినెట్ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవ సమావేశం జనవరి 4 ఆదివారం రోజు సాయంత్రం ఏఎంఆర్ఉన్నతి అలుగునూరులో జరిగే కార్య క్రమాన్ని కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని వాకర్ సంఘాల సభ్యులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయగలరు డిస్టిక్ గవర్నర్ అనమనేని సుధాకర్ రావు విజ్ఞప్తి చేశారు. 9 జిల్లాల పరిధిలోని 40 వాకర్ అసోసియేషన్ల కార్యవర్గం ప్రమాణ స్వీకారం వాకర్ ఇంటర్నేషనల్ అంతర్జాతీయ అధ్యక్షులు డాక్టర్ రవి రాజు సమక్షంలో జరుగును.కర్నూలు జిల్లా కేంద్రంగా ఉన్న40 వాకర్ సంఘాల సభ్యులు మొత్తము దాదాపు 8,000 మందిఈ జిల్లా పరిధిలో ఉన్నారు జిల్లాలోని వాకర్ సంఘాలు తమ వంతుగా కొంత సమాజ సేవ చేస్తూ ఆరోగ్యమైన సమాజం కొరకు కృషి చేస్తున్నారు వాకర్ ఇంటర్నేషనల్ గ్రామాలలో కూడా సేవ చేస్తూ ప్రజల ఆరోగ్యం కొరకు తోడ్పాటునందిస్తుంది అలాగే వాకింగ్ యోగా జిమ్ చేసుకునే వారికి సంబంధించిన వాకింగ్ ట్రాక్స్ యోగ ఓపెన్ జిమ్ కొరకు ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి సౌకర్యాల ఏర్పాట్ల కోసం కృషి చేస్తుంది నూతన జిల్లా క్యాబినెట్ ఇన్స్టాలేషన్ సమావేశం 304 డిస్ట్రిక్ట్ ఫౌండర్స్, డిస్టిక్ గవర్నర్ అన్నమనేని సుధాకర్ రావు డిస్టిక్ గవర్నర్ ఎలెక్ట్ గుడిపాటి రమణారెడ్డి క్యాబినెట్ సెక్రెటరీ గొట్టుముక్కల రవీందర్, ప్రోగ్రామ చైర్మన్ బుర్ర జగదీశ్వర్ గౌడ్ క్యాబినెట్ కోశాధికారి మిల్కూరి సమ్మిరెడ్డి జాలివాకర్ లోకేందర్ ఈ పత్రికా సమావేశంలో పాల్గొని 304 డిస్ట్రిక్ట్ కరీంనగర్ గవర్నర్ గారి కేబినెట్ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవ సమావేశంను విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు.



## బాధితులకు పరామర్శ

**ధర్మపురి ప్రతినిధి.జనవరి 02 ( నినాదం)**

ధర్మపురి మండలం లోని జైన గ్రామానికి చెందిన కొక్కెరకాని పోషిరెడ్డి డిసెంబర్ నెల 12 వ తారీకున ఇరాక్ లో గుండెపోటు తో మరణించగా వారి కుటుంబాన్నిబీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దామెర రామ్ సుధాకర్ రావు శుక్రవారం పరామర్శించారు. విషయాన్ని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ దృష్టికి తీసుకెళ్లారు. వీలైనంత తొందరగా మృతదేహాన్ని ఇంటికి చేరేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కుటుంబ సభ్యులకు కొంత ఆర్థిక సహాయం అందించారు. బుద్దేశ్ పల్లె కు చెందిన జాడి మనోహర్ గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించి కొంత ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో ధర్మపురి మండల అధ్యక్షులు కమలపూర్ సర్పంచ్ కుమ్మరి తిరుపతి, నల్లవెల్లి సుజనరెడ్డి మాజీ మండల అధ్యక్షులు సంగేపు గంగారం, జైన కోసునూర్ పల్లె గల్ఫ్ సమితి గౌరవ అధ్యక్షులు సు మధుసూదన్,జెల్లా వినోద్ రంగు శ్రీదర్, కోరుట్ల మల్లికార్జున్ ,రాజేష్ రగుల కాంతన్న కుసునపెల్లి లత రాజేశం, ఆశవ్వ పాల్గొన్నారు

## గ్రామసమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

### సర్పంచ్ అజ్మీరా దరం సింగ్

**మహాముత్తారం, జనవరి 02(నినాదం):**



గ్రామంలో నెలకొన్నసమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టిపెట్టినట్లు సర్పంచ్ అజ్మీరా ధరంసింగ్ తెలిపారు. మహాముత్తారం మండలం బోర్ల గూడెం గ్రామపంచాయతీ పరిధిలో ఆగ్రో ఫౌండేషన్ సహకారంతో 16 వీధిలైట్లు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. హనుమాన్ నగర్, నాయకపోడ్ కాలనీ, హనుమాన్ టెంపుల్, బాలాజీ టెంపుల్,మెన్ రోడ్, గాజురాంపల్లి, సోలార్ వీది లైట్లు ఏర్పాటు చేసి ప్రజలకు అంకితం చేసినట్లు పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ పక్షాన ఆగ్రో ఫౌండేషన్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆగ్రో ఫౌండేషన్ డైరెక్టర్ శంకర్, కాటారం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గంట కొండారెడ్డి, ఏఎంసీ మాజీ డైరెక్టర్ ముదురుకోళ్ల రవి, ఆగ్రో ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ బోర్ల గూడెం చైర్మన్ జాగరి మల్లేష్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపిన వనపర్తి ఎమ్మెల్యే

**వనపర్తి ప్రతినిధి, జనవరి 2 (నినాదం)**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి శుక్రవారం హైదరాబాదులో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన వనపర్తి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై సీఎంతో చర్చించారు.వనపర్తి నియోజకవర్గ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులన్నింటికీ తాను పూర్తి స్థాయిలో సహకరిస్తారని ముఖ్యమంత్రి తెలిపినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు



## యాదవ సంఘం ఆధ్వర్యంలో సర్పంచ్ ఉప సర్పంచ్‌కు సన్మానం

**వనపర్తి ప్రతినిధి, జనవరి 2 (నినాదం)**

గోపాల్ పేట మండలం పొలికే పహాడ్ గ్రామంలో శుక్రవారం శ్రీ నందగోపాల యాదవ సంఘం ఆధ్వర్యంలో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను సన్మానించారు. గ్రామంలోని కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో యాదవ సంఘం అధ్యక్షుడు పొట్టలయ్య, ఉపాధ్యక్షుడు శివయ్య ఆధ్వర్యంలో నూతనంగా గెలుపొందిన గ్రామ సర్పంచ్ నక్క బంగారయ్య యాదవ్, ఉప సర్పంచ్ జంపన్న, వార్డు సభ్యులు జనిగే జయమ్మ, సింగారపు శివమ్మ, సింగారపు మన్యం యాదవ్ లను శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామం అభివృద్ధి కోసం మీరంతా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ప్లాన్ లేని అభివృద్ధితో భవిష్యత్‌లో తిప్పలే....

### మాస్టర్‌ప్లాన్ లేని అభివృద్ధితో ప్రజల భవిష్యత్తుతో చెలగాటం ఆడొద్దు...!

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిలారపు పర్వతాలు యాదవ్

**పెద్దపల్లి ప్రతినిధి,జనవరి 02 (నినాదం):**



భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకోని,మాస్టర్ ప్లాన్‌తో అభివృద్ధి పనులు చేపట్టాలని,ఎటువంటి ప్లాన్ లేకుండా అభివృద్ధి పనులు చేపట్టి ప్రజల భవిష్యత్‌తో చెలగాటం ఆడోద్దని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిలారపు పర్వతాలు అన్నారు.ఎటువంటి ప్లాన్ లేకుండా రూ.కోట్లతో అభివృద్ధి చేసిన భవిష్యత్‌లో ప్రజలు తిప్పలు పడటంతో పాటు,నిధులు,నీళ్లల్లో పోసిన ట్లేననీ మండిపడ్డారు.మాస్టర్ ప్లాన్ అనేది కేవలం మ్యాప్ కాదని, రాబోయే 25–30 ఏళ్ల పట్టణ అభివృద్ధికి దిక్సూచిలాంటిదన్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకోని,సమగ్ర అభివృద్ధి విధానంతో ముందుకు పోవాల్సిన యంత్రాంగం నిద్ర మత్తులో ఉందని ఎద్దేవా చేశారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పూర్తికాకముందే రోడ్లు వేయటం,కొత్తగా వేసిన రోడ్లను మళ్లీ తవ్వడం,వర్షాకాలంలో రోడ్ల పై నీళ్లు చేరడం,లోతట్టు ప్రాంతాలు మునిగిపోవడంలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని వాపోయారు.జనాభా పెరుగుతున్న ప్రాంతాల్లో అరకొర నిధులు కేటాయిస్తూ..?జనాభా తగ్గుతున్నా ప్రాంతానికి వందల కోటుల నిధులు వెచ్చిస్తూ దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు.పట్టణాభివృద్ధి పేరుతో జరుగుతున్న పనులు ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలో నెట్టేలా, ప్రజాధనం వృథా చేసేలా ఉండకుండా, పట్టణ అభివృద్ధి పనుల్లో మాస్టర్ ప్లాన్ అములు చేయాలని పత్రిక ప్రకటనలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిలారపు పర్వతాలుయాదవ్ డిమాండ్ చేశారు.

## గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోండి..

**పాలేరు జనవరి 02 ( నినాదం)**



తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని నేలకొండపల్లి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలత సూచించారు.నేలకొండపల్లి మండలం లోని సింగారెడ్డిపాలెం గురుకుల పాఠశాలలో శుక్రవారం తన చాంబర్ లో విలేకర్ల సమావేశం ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.2026–27 విద్యా సంవత్సరం లో ఐదు నుంచి 9 వ తరగతులలో ప్రవేశాలకు విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.ప్రస్తుతం నాల్గవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఐదోవ తరగతి ప్రవేశం కోరకు ఈ నెల 21 వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు కుల,ఆధార్,జన్మదిన ధ్రువీకరణ పత్రాలతో పాటు రెండు పాస్ ఫోటోలతో ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు.ఒక పాఠశాలకు 80 సీట్లు ఉన్నట్లు పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఫిబ్రవరి 22 న ఉదయం,11 గంటల నుంచి మధ్యాహ్నం,1గంట వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.కావునా విద్యార్థులు ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



## ఇండ్లలో ఉండలేక పోతున్నాం మహాప్రభో...

### ఇండ్ల సమీపంలో దహన సంస్కారాలపై కాలనీవాసుల ఫిర్యాదు....

**పెద్దపల్లి ప్రతినిధి,డిసెంబర్ 02 (నినాదం):**

తమ కాలనీకి సమీపంలో దహన సంస్కారాలు చేయడాన్ని నిరసిస్తూ 10 వ వార్డు హనుమాన్ నగర్ కాలనీవాసులు మున్సిపల్ కమీషనరుకు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా పలువురు కాలనీవాసులు మాట్లాడుతూ,తమ ఇండ్లకు దగ్గరగా కొంతమంది వ్యక్తులు చనిపోయిన వ్యక్తి దహన సంస్కారాలు చేపట్టారని, శవదహన వలన ఏర్పడిన పొగ తమ ఇండ్ల సముదాయాల్లో చేరి ఇండ్లలో ఉండలేకపోతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు.ఇండ్ల మధ్యలో శవదహన చేయడమేంటని నిలదేశారు.ఫిర్యాదుతో స్పందించిన కమీషనర్ బాద్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## అంగన్వాడీలను సద్వినియోగం చేసుకోవాలి



**పాలేరు జనవరి 02 ( నినాదం)**

అంగన్వాడీలను సద్వినియోగం చేసుకోవాలని చెరువుమాధారం సర్పంచ్ అమరగాని యల్లయ్య సూచించారు.నేలకొండపల్లి మండలం లోని చెరువుమాధారం అంగన్వాడీ కేంద్రంలో శుకవ్రారం పిల్లలకు యూనిఫామ్ లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన,మాట్లాడారు. అంగన్వాడీ వలన గర్భిణీలు,బాలింతలు, చిన్నారుల కు అనేక సేవలు అందుతున్నట్లు తెలిపారు. చిన్నారులకు కేంద్రాలలోనే అన్ని నేర్చుకునేలా బోధన అందిస్తున్నారని అన్నారు.పూర్వ విద్యతోనే ప్రారంభమవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నందిగామ వెంకట రత్నం,అంగన్వాడీ టీచర్లు బీ.కోటేశ్వరీ, శారద, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబురావు,ఝాన్సీ, కోమలి, కవిత,తల్లులు తదితరులు పాల్గొన్నారు.




## రేవంత్, మహేశ్ కుమార్ గౌడ్ లను కలిసిన బొబ్బిలి రామకృష్ణ

**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 2 (నినాదం):**

హైదరాబాద్ లోని ప్రజాభవన్ లో సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ లను నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బొబ్బిలి రామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వీరికి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే జలవనరులపై ఏర్పాటు చేసిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లో రామకృష్ణ పాల్గొన్నారు.

## ఎంపీడీవోకు సన్మానం చేసిన నూతన సర్పంచ్ మేకల రాజయ్య

**మల్హార్, జనవరి 02 (నినాదం)**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండల కేంద్రం తాడిచెర్ల లో ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో క్రాంతి కుమార్, ను మర్యాదపూర్వకంగా కలిసి న మాజీ ఎంపీపీ, మలహర్ రావు, మల్లారం గ్రామంలో నూతన సర్పంచ్ మేకల రాజయ్య, ఎంపీడీవో క్రాంతి, కుమార్ ను సన్మానించి సత్కరించడం జరిగింది.



నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

శనివారం 3 జనవరి 2026


## ఎసిపి ప్రశాంత్ రెడ్డికి శుభాకాంక్షల వెల్లువ




**జమ్మికుంట, జనవరి 2 (నినాదం):** నిత్య జన గణ మనతో జమ్మికుంట పేరును ఖండంతరాలు దాటించినా డైనమిక్ ఆఫీసర్ ప్రశాంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా హనుమకొండలోని ఆయన కార్యాలయంలో కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచపల్లి వంశీ. శుక్రవారం ఏసీపి ప్రశాంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆయన కార్యాలయంలో కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపినట్లు వంశీ ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం వంశీ మాట్లాడుతూ, నిత్య జనగణమన తో జాతీయస్థాయిలో జమ్మికుంట పేరు కు గుర్తింపు తెచ్చిన సిన్సియర్ డైనమిక్ పోలీస్ ఆఫీసర్ ప్రశాంత్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులు పొందాలని ఆకాంక్షించారు.

## ముసాయిదా ఓటరు జాబితా లోపాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయండి




**గోదావరిఖని, జనవరి 02(నినాదం):** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ముసాయిదా ఓటరు జాబితా తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వెబ్‌సైట్ //tsec.gov.in/voterportal.do లో అందుబాటులో ఉందని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), కమిషనర్ జె. అరుణశ్రీ తెలిపారు. ఓటరు జాబితాలో పేర్లు లేదా చిరునామాలకు సంబంధించిన లోపాలు, అభ్యంతరాలు ఉన్న పౌరులు రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో లిఖితపూర్వకంగా దరఖాస్తు చేయాలని ఆమె సూచించారు.

## మడిపల్లిలో మహిళా చైతన్య సదస్సు



**జమ్మికుంట, జనవరి 2 (నినాదం):** జమ్మికుంట మండల పరిధిలోని, మడిపల్లి గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం మహిళలు, గర్భిణీలు బాలింతలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ తిరుమల ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సూపర్‌వైజర్ అపూర్వ మాట్లాడుతూ, సమాజంలో బాలికల పట్ల వివక్ష చూపడం తగదని, లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. ఎవరైనా అబార్షన్ల కోసం ఒత్తిడి తెస్తే వెంటనే '1098' నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలు సరైన పోషకాహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను ఆమె వివరించారు. అనంతరం మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ ఇరుగంటి శైలజ మాట్లాడుతూ, మహిళల రక్షణ కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన డి. హెచ్. ఈ. డబ్ల్యు సేవలు, బాల్య వివాహ నిషేధ చట్టం, గృహహింస మరియు వరకట్న నిషేధ చట్టాల గురించి అవగాహన కల్పించారు. ప్రస్తుత కాలంలో సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తగా ఉండాలని, ఆపద సమయంలో ఉమెన్ హెల్ప్‌లైన్ 181, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, వృద్ధుల హెల్ప్‌లైన్ 14567, మరియు సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నంబర్ 1930లను సంప్రదించాలని కోరారు. మహిళలు ప్రభుత్వ పథకాలను అందిపుచ్చుకుని ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో, కిశోర బాలికలు, గర్భిణీలు, బాలింతలతో పాటు అంగన్‌వాడీ టీచర్లు బోగ కరుణ, తిరుపతమ్మ, కవిత, శారద తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక దందా పై పోలీసుల ఉక్కుపాదం

### -15 ట్రాక్టర్‌ల ఇసుక డంపులు సీజ్



**జమ్మికుంట,జనవరి 2(నినాదం):** వీణవంక మండలంలోని కొండపాక, పోతిరెడ్డిపల్లి, హిమ్మత్‌నగర్ గ్రామాల శివార్లలో అక్రమంగా ఇసుక నిల్వ చేసి తరలించేందుకు సిద్ధంగా ఉన్నారనే సమాచారం మేరకు వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో అనుమతులు లేకుండా నిల్వ ఉంచిన దాదాపు 15 ట్రాక్టర్‌ల మేర ఇసుక డంపులను పోలీసులు సీజ్ చేశారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ ఇసుకను అక్రమంగా నిల్వ చేసి, రాత్రి వేళల్లో తరలించి అధిక ధరలకు విక్రయించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్టు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. సీజ్ చేసిన ఇసుక డంపులకు సంబంధించిన పంచనామా నిర్వహించి, తదుపరి చట్టపరమైన చర్యల కోసం తహసీల్దార్ గారికి అప్పగించారు. అక్రమ ఇసుక తవ్వకాలు, నిల్వలు, రవాణాపై మైనింగ్ చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి, వాహనాలను జప్తు చేస్తామని వీణవంక పోలీసులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఆవుల తిరుపతి మాట్లాడుతూ, "అక్రమ ఇసుక దందాపై ఎలాంటి రాజీ ఉండదు. ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించే చర్యలను కట్టడి చేస్తాం. భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు'' అని హెచ్చరించారు. ఇసుక అక్రమ రవాణాపై నిరంతర నిఘా కొనసాగుతుందని, ప్రజలు సహకరించి సమాచారం అందించాలని ఆయన కోరారు.

## ముసాయిదా జాబితాలోని లోపాలను సరిచేయాలి

### - కమిషనర్‌ను కోరిన సిపిఐ, కాంగ్రెస్

**మహబూబాబాద్ జనవరి 2(నినాదం):** శుక్రవారం మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల ముసాయిదా జాబితాలో పెద్ద ఎత్తున లోపాలు ఉన్నాయని వాటిని వెంటనే సరి చేయాలని మహబూబాబాద్ మున్సిపాలిటీలో కమిషనర్ రాజేశ్వర్ రావు ని సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వి అజయ్ సారథి రెడ్డి సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్ కాంగ్రెస్ నేతలు ఖలీల్,సురేష్ నాయుడు లు కలిసి మాట్లాడుతూ పట్టణంలో వార్డుల్లో ముసాయిదా జాబితాలో లోపాలు ఉన్నాయని వాటిని సరిచేయాలన్నారు. ముఖ్యంగా కొన్ని వార్డుల్లో వందలాది ఓట్లు పెరిగి కొన్ని వార్డుల్లో ఓట్లు తగ్గే ప్రక్రియ లో లోపాలు ఉన్నాయని వాటిని సవరించాలన్నారు. ఒకే ఇంట్లో వందలాది ఓట్లు పెడుతున్నారని వాటిని ఏరివేయాలన్నారు. మున్సిపల్ అధికారులు బి ఎల్ వోలు వార్డ్ ఆఫీసర్లు సమగ్రంగా వార్డుల్లో పర్యటించి లోపాలను సరిచేయాలని కమీషనర్ ను కోరారు.

### కలెక్టర్, ఎస్పీలకు నూతన సంవత్సర

## శుభాకాంక్షలు తెలిపిన టియుడబ్ల్యూజే



**నిర్మల్ ప్రతినిధి, జనవరి 02. (నినాదం):** నూతన సంవత్సర సంబరాలను పురస్కరించుకుని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని ఉన్నతాధికారులను మర్యాదపూర్వకలగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గారిని, జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ జానకీ షర్మిల ని, జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ అధికారి (డిపిఆర్ఓ) విష్? కుమార్ ని యూనియన్ ప్రతినిధులు కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు జిల్లా ప్రజలకు విలేకరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, వృత్తిపరమైన బాధ్యతల్లో జర్నలిస్టులు మరింత రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొండూరి రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంక గారి భూమయ్య, జిల్లా కోశాధికారి ప్రశాంత్, జిల్లా ఉపాధ్యక్షులు గుమ్ముల అశోక్, మనోజ్, వేణుగోపాల్, పోశెట్టి, కార్యదర్శి భాను ప్రసాద్, సంయుక్త కార్యదర్శి రాజేశ్వర్, జిల్లా సభ్యులు సుదర్శన్, వరప్రసాద్, డిఎస్ మధు, జహిర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



## కో ఆపరేటివ్ జిల్లా ఉద్యోగుల సంఘం ఎన్నికలు ఏకగ్రీవం



**కరీంనగర్, జనవరి 2(నినాదం):** టిసిఎన్జీవోస్ కో -ఆపరేటివ్ డిపార్ట్మెంట్ జిల్లా సంఘం ఎన్నికలు ఏకగ్రీవం. కో-ఆపరేటివ్ డిపార్ట్మెంట్ ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్న కరీంనగర్ జిల్లా టిసిఎన్జీవోస్ (కో-ఆపరేటివ్ డిపార్ట్మెంట్) ఉద్యోగుల సంఘం ఎన్నికలు స్థానిక టీఎన్జీవోల సంఘం భవనంలో ఏకగ్రీవంగా నిర్వహించబడ్డాయి. ఉద్యోగుల మధ్య ఐక్యత, సమన్వయం పెంపొందించడం, ప్రభుత్వ విధానాల అమలులో మరింత బలోపేతంగా పనిచేయడమే సంఘం ప్రధాన ఉద్దేశమని నాయకులు తెలిపారు. ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా టీఎన్జీవోల సంఘం కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి గారు బాధ్యతలు నిర్వర్తించగా, ఎన్నికల ప్రక్రియ పూర్తిగా ప్రజాస్వామ్యబద్ధంగా, ఎటువంటి భేదాభిప్రాయాలు లేకుండా ప్రశాంతంగా పూర్తయ్యింది. ఈ సందర్భంగా సంఘం. అధ్యక్షులుగా సర్దార్ ప్రీత్ పాల్ సింగ్, కార్యదర్శి సల్వాజి తిరుమల్ రావు, సహాధ్యక్షులు రవికుమార్,ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ, కో-ఆపరేటివ్ డిపార్ట్మెంట్ ఉద్యోగుల సమస్యలను టీఎన్జీవోల సంఘం ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం, ఉద్యోగ భద్రత, పదోన్నతులు, పని పరిస్థితుల మెరుగుదల కోసం నిరంతరం పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి గారు, కేంద్ర సంఘం నాయకులు సర్దార్ హర్మీందర్ సింగ్, పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, గెజిటెడ్ అధికారుల సంఘం నాయకులు జలాలొద్దీన్ అక్బర్ హాజరై నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు. మాట్లాడుతూ, టిసిఎన్జీవోస్ సంఘం ఉద్యోగుల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, రాష్ట్ర స్థాయిలో టీఎన్జీవోల సంఘంతో కలిసి సమర్థవంతంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. కో-ఆపరేటివ్ డిపార్ట్మెంట్ నాయకులు మనోజ్, కావ్య, సాజిద్, రఫీకా, వనజ, రమ్య, తహసీన్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ స్థాయి రీడ్ ఇండియా సెలబ్రేషన్ పోటీలో విద్యార్థి ప్రతిభ

కరీంనగర్, జనవరి 2(నినాదం) : స్థానిక నగరంలోని మంకమ్మతోటలోని పారమిత ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థి రాచమల్ల ఆద్య ఇటీవల రీడ్ ఇండియా ఆధ్వర్యంలో ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించే రీడ్ ఇండియా సెలబ్రేషన్ అంతర్జాతీయ స్థాయి పోటీలో పాల్గొని గ్రాండ్ ఫినాలేకు ఎంపికైన దని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజి తెలిపారు. దేశవ్యాప్తంగా విద్యార్థులలో పుస్తక పఠనంపై ఆసక్తి కలిగించి విద్యార్థులలో ఉన్న నైపుణ్యాలను వెలికితీయాలనే ఉద్దేశ్యంతో రీడ్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో చదువు.. ఆలోచించు. స్పందించు.. అనే లక్ష్యంతో పోటీలను నిర్వహిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించిన ఈ రీడ్ ఇండియా పోటీలలో పారమిత పాఠశాలకు చెందిన విద్యార్థి పాల్గొని తన అదుతే ప్రదర్శనతో మొదటి రెండు రౌండ్లను ఎదుర్కొని విజయవంతంగా గ్రాండ్ ఫినాలేకు ఎంపిక కావడం పారమిత పాఠశాలకు, జిల్లాకు గర్వకారణమని చైర్మన్ డా. ఇనుగంటి ప్రసాదరావు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా



రీడ్ ఇండియా సెలబ్రేషన్ పోటీలో అదతే ప్రతిభ కనబరచిన రాచమల్ల ఆద్యను పాఠశాల అధినేత డా. ఇనుగంటి ప్రసాదరావు పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనుకర్ రావు, రశ్మిత, వినోదరావు, వి. యు.ఎం ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యా యులు ప్రశాంత్, బాలాజి, కవిత ప్రసాద్, సమన్వయ కర్త శ్రీనాథ్, గైడ్ టీచర్ చంద్రసేన, ఉపాధ్యాయులు అభినందించారు.

## లక్ష్మాజిపల్లిలో మద్యం అమ్మితే 10వేలు జరిమానా

**జమ్మికుంట, జనవరి 2 (నినాదం):** ఇల్లందకుంట మండలం లక్ష్మాజిపల్లిలో శుక్రవారం సర్పంచ్ ముష్కే రేణుక అధ్యక్షతన జరిగిన గ్రామసభలో మద్యం అమ్మితే 10 వేల జరిమానా విధిస్తామని ఏకగ్రీవంగా తీర్మానించారు.. మద్యం వల్ల పెరుగుతున్న కుటుంబ కలహాలు, యువత పెడదారి పడకుండా, గొడవలకు చెక్ పెట్టేందుకు కుల సంఘాల విజ్ఞప్తి మేరకు ఈ నిర?యం తీసుకున్నారు. అక్రమ మద్యం విక్రయదారులను పట్టించిన వారికి రూ. 2 వేల పారితోషికం అందజేస్తామని పాలకవర్గం ప్రకటించింది. లక్ష్మాజి పల్లి గ్రామస్తులు తీసుకున్న నిర?యం పట్ల మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు ప్రశంసించారు. మా గ్రామంలో కూడా ఇలాంటి నిర?యాలు తీసుకొని మద్యం అమ్మకాలను లేకుండా చేస్తే గ్రామాలలో గొడవలు తగ్గుతాయని పలువురు మహిళలు కోరుతున్నారు. లక్ష్మాజిపల్లి



గ్రామస్తుల నిర?యాన్ని స్వాగతిస్తున్నట్లు వివిధ మండల గ్రామాల ప్రజలు బహిరంగంగా సమర్థిస్తున్నారు.

## ఉపాధి పనులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

### -నాలుగు కోట్ల 24 లక్షల పనులు

**జమ్మికుంట, జనవరి 2 (నినాదం):** ఉపాధి హామీ పనులలో నిర్లక్ష్యం వహిస్తూ చెల్లింపులలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని డి ఆర్ డి ఓ శ్రీధర్ అన్నారు. జమ్మికుంట పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను 20 గ్రామపంచాయతీ పరిధిలో జరిగిన ఉపాధి హామీ పనులకు సంబంధించిన పనుల చెల్లింపు విషయం తో పాటు పనులపై సామాజిక తనిఖీ నిర్వహించారు. గంగ్రపల్లి గ్రామంలో పంచాయతీ రాజ్ వర్కు కింద నిబంధనలకు వ్యతిరేకంగా 1.93 లక్షల పనులు చేయడం జరిగిందని గుర్తించారు. అదేవిధంగా పలు గ్రామాలలో ఒకరికి బదులు మరొకరికి అటెండెన్స్ వేయడం జరిగిందని దీనిపై సెక్రటరీలు ఫీల్డ్ వర్క్ జరుగుతున్న సమయంలో పరిశీలన చేయాలని సూచించారు. అనంతరం డీఆర్డిఓ శ్రీధర్ మాట్లాడుతూ జమ్మికుంట మండలంలోని 20 గ్రామ పంచాయతీలకు గాను ఐదువేల కూలీలు ఉపాధి హామీలు పనిచేయడం జరిగిందని దాదాపు మూడు కోట్ల 50 లక్షల రూపాయల చెల్లింపులు జరిగాయని పేర్కొన్నారు. అదేవిధంగా పంచాయతీరాజ్కు సంబంధించి 80 లక్షల రూపాయలతో పాఠశాల మరుగుదొడ్లు, పాఠశాల వంట రూములు, రోడ్లు వేయడం జరిగిందని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పనులను నియమ నిబంధనల ప్రకారం చేయాలని కొలతలలో తేడా




ఉన్నట్లయితే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పద్మావతి, కన్వర్షన్ ఆఫ్ అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్ వెంకటేశ్వర రెడ్డి, లక్ష్మీనారాయణ, క్వాలిటీ కంట్రోల్ అధికారులు హారిక ్రష?, ప్లానిటేషన్ మేనేజర్ సత్యనారాయణ, సోషల్ ఆడిట్ ఎస్ ఆర్ పి సాంబశివ చారి, ప్రదీప్, ఏపీఓ లక్ష్మణ్ తోపాటు టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్లు ,పంచాయతీ సెక్రెటరీ, వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లాలి

### సిపిఎం మండల కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ

**కోదాడ/నినాదం:** అనంతగిరి మండల పరిధిలోని వాయిల సింగవరం గ్రామ పంచాయితీ ఎన్నికలలో గ్రామఫీల్డ్ అసిస్టెంట్ పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఘన విజయం సాధించి సర్పంచ్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన నందిగామ శ్రీనివాసు కు సిపిఎం మండల కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ శుక్రవారం గ్రామంలో అభినందనలు తెలిపి ఘనంగా సన్మానించారు. చదువుకున్న యువత రాజకీయాలలోకి రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లు సుబ్బారావు మేళ్ళచెర్వు చిన్న బిక్షం తదితరులు పాల్గొన్నారు

## యూరియా సరఫరా గ్రామల వారీగా చేయాలి

**కోదాడ/అనంతగిరి (నినాదం) :** యూరియా సరఫరాలో యాప్ బుకింగ్ నిలుపుదల చేసి గ్రామల వారిగా రైతులకు సరఫరా చేయాలి అని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృషా?రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ... యాప్ సామాన్య రైతులు స్మార్ట్ ఫోన్లు లేకపోవడం, ఫోన్ ఉన్న డౌన్ లోడ్ చేసుకునే పరిజ్ఞానం తక్కువ ఉండటం, సిగ్నల్స్ అందుబాటులో లేకపోవడం వలన రైతులు యాప్ ద్వారా యూరియా పొందలేకపోతున్నారని అన్నారు. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా బ్లాక్ మార్కెట్ లో విక్రయం అధిక ధరలకు రైతులు కొనుగోలు చేయడం జరుగుతుంది అని అన్నారు. బ్లాక్ మార్కెటును అరికట్టి అవసరం లేని మందులు రైతులకు విక్రయం చేయకుండా వ్యవసాయ శాఖ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## బ్యాంకు భద్రతపై తనిఖీలు నిర్వహించిన సీఐ,ఎస్ఐ

### -పలు బ్యాంకులు, ఏటీఎం సెంటర్లను తనిఖీ




**సుల్తానాబాద్, జనవరి 02(నినాదం):** బ్యాంకుల్లో భద్రతపై సుల్తానాబాద్ సీఐ సుబ్బా రెడ్డి, ఎస్సై చంద్ర కుమార్ లు గురువారం ఆకస్మిత తనిఖీలు నిర్వహించారు. సుల్తానాబాద్ మండల కేంద్రంలోని బ్యాంకులు, వివిధ గ్రామాలలోని ప్ర భుత్వ బ్యాంకుల భద్రత లో భాగంగా ఏటీఎం, బ్యాంకుల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా బ్యాంకు అధికారులతో వారు మాట్లాడు తూ, బ్యాంకు భద్రత లో భాగంగా వారు తీసుకో వాల్సిన జాగ్రత్తలపై సమీక్షించారు. బ్యాంకు ఆవరణలో సిసి కెమెరాలు ఏర్పాటు చెయ్యాలని, సాంగ్ రూమ్ లైటింగ్, బ్యాంకుల్లో భద్రత లోపాలు ఉండకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు అధికారులకు సూచించారు.

## పారిశుద్ధ్య కార్మికులకు స్వీట్‌బాక్స్‌లు పంపిణీ




**గోదావరిఖని, జనవరి 02(నినాదం):** నూతన సంవత్సరం సందర్భంగా 5వ ఇంక్లైన్ పరిధిలో పనిచేస్తున్న సింగరేణి మున్సిపల్ కార్పొరేషన్ పారిశుద్ధ్య సిబ్బందికి ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ స్వీట్‌బాక్స్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రత కోసం నిరంతరం సేవలు అందిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల పాత్ర ఎంతో గొప్పదని అభిప్రాయపడ్డారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## 7న ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహణ

**పెద్దపల్లి ప్రతినిధి,జనవరి -02 (నినాదం):** జనవరి 7న ఉదయం 11 గంటలకు ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్య పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని, ఆసక్తి అర్హత గల అభ్యర్థులు హాజరుకావాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో గల తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న పీడియాట్రిక్, ఆప్తామాలజిస్ట్, రేడియాలజీ, సివిల్ అసిస్టెంట్ సర్జన్ (ఎంబిబిఎస్), జనరల్ మెడిసిన్ పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు జనవరి 7 న జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని అన్నారు. ఆసక్తి గల వైద్యులు తమ యొక్క దరఖాస్తు బయోడేటా తో పాటు అన్ని విద్యార్హతల ఒరిజినల్ సర్టిఫికెట్ల తో పాటు జిరాక్స్ ప్రతులు ఒక సెట్ తో హాజరు కావాలని, సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులకు నెలకు లక్ష రూపాయలు,సివిల్ అసిస్టెంట్ సర్జన్లకు నెలకు 52,351 రూపాయల వేతనం ఉంటుందని,ఇతర వివరాలకు 84990 61999, 9492457809 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నలుగురు పేకాటరాయుళ్లు అరెస్ట్



**దమ్మపేట, జనవరి 2(నినాదం):** మండల పరిధిలోని గురువాయి గూడెం గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న పక్క సమాచారంతో స్థానిక ఎస్సై సాయికిషోర్ రెడ్డి సిబ్బంది తో కలిసి పేకాట స్తావరంపై దాడి చేసి నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకోని వారి వద్ద నుండి నా లుగు మోటర్ బైకులు, నాలుగు మొబైల్ ఫోన్లు రూ. 11310 నగదు స్వాధీన పరుచుకోవడం జరిగిందని ఇంకా ముగ్గురు వ్యక్తులు పరారీలో ఉన్నారని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ట్లు ఆయన తెలిపారు..

## నిస్సహాయ స్థితిలో ఉన్న వ్యక్తులను మానవతా ధర్మంతో ఆదుకోవాలి

### వికసిత్ భారత్ ట్రస్ట్ చైర్మన్ కోళ్ల వెంకటేష్



**వనపర్తి ప్రతినిధి, జనవరి 2 (నినాదం) :** నిస్సహాయ స్థితిలో ఉన్న వ్యక్తులను ప్రతి వ్యక్తి మానవతా ధర్మంతో ఆదుకునేందుకు ముందుకు రావాలని వికసిత్ భారత్ ట్రస్ట్ చైర్మన్ కోళ్ల వెంకటేష్ కోరారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని కోళ్ల వెంకటేష్ వికసిత్ భారత్ ట్రస్ట్ కార్యాలయంలో శుక్రవారం నూతన సంవత్సరం 2026 సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ కోళ్ల వెంకటేష్ మాట్లాడుతూ 1947 సంవత్సరంలో దేశానికి స్వాతంత్రం వచ్చిందని, అదేవిధంగా 2047 సంవత్సరం నాటికి భారత్ అంతా అభివ ృద్ధిలో వికసించాలని, ప్రథమ స్థాయిలోకి ఎదగాలని, ఉజ్వలమైన భవిష్యత్తుగా భారతదేశం ఎదగాలని, ప్రపంచ ఆర్థిక చిత్రపటంలో మొదటి స్థానానికి రావాలని ఆకాంక్షించారు. ఆర్తులు, అనాథలు, వ ృద్ధులు, వితంతువులు, తల్లిదండ్రులు లేని చిన్న పిల్లలను మానవతా ధర్మంతో ఆదుకోవాలని సూచించారు. వారికి అక్షరాస్యత నేర్పించాలని, విద్యాపరంగా, ఆరోగ్యపరంగా పేదలకు చేయూత నివ్వాలని, మానవులుగా మనందరం చేయాల్సిన విధి అని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ రాష్ట్రం, భారతదేశం ఉజ్వలంగా ఎదగాలని ప్రధాని మోదీ కోరుకుంటున్న వికసిత్ భారత్ లో మనం కూడా అంతరాగేం కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యుడు నితీష్ పటేల్,రవి యాదవ్, వినోద్ యాదవ్, సత్యం యాదవ్, బాలేమియా, వంశీ, రవి తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి పరామర్శ



**మల్హర్, జనవరి 02 (నినాదం):** మండలంలోని అడ్వాల పల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మ ృతి చెందిన కొత్తపల్లి సుమన్, కుటుంబానికి బీఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు అజ్మీరా బాలాజీ నాయక్, నూతన సర్పంచ్ అజ్మీరా సారక్క, వార్డు సభ్యులతో కలిసి పరమర్శించారు ఈసందర్భంగా వారి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సాయం చేసి అన్నివిధాలుగా అతని కుటుంబానికి ఆదుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బానోతు రాజేదర్, వార్డు సభ్యులు అజ్మీరా రాజు (పర్స్), అజ్మీరా రాజు, కొత్తపల్లి తిరుమల–రణధీవ్ బీ ఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు అజ్మీర శంకర్, యూత్ అధ్యక్షులు అడ్వాల రాజు, నాయకులు బానోతు సమ్మయ్య, ఇప్ప క ృష?కర్, అజ్మీరా రాజు, అజ్మీరా బాలకిషన్,అజ్మీరా తిరుపతి, నాంపల్లి సురేష్ , ఇప్ప దేవేందర్, బానోత్ శ్రీను, నాయకులు కార్యకర్తలు గ్రామప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## అక్రమ మైనింగ్‌పై చర్యలు తీసుకోవాలి

### అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశం



**వనపర్తి ప్రతినిధి, జనవరి 2 (నినాదం):** జిల్లాలో అక్రమ మైనింగ్ ను అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్యా నాయక్ ఆదేశించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ తన చాంబర్లో అక్రమ మైనింగ్ అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సూచన మేరకు జిల్లాలో అక్రమ మైనింగ్ ను సీసీ కెమెరాల ద్వారా అరికట్టేందుకు కీలకమైన మార్గాలను గుర్తించాలని పోలీసు, రెవెన్యూ, రవాణా శాఖ అధికారులకు సూచించారు. సంబంధిత కీలకమైన పాయింట్లను ప్రభుత్వానికి నివేదించిన తర్వాత ఆయా ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి మైనింగ్ శాఖ ఆధ్వర్యంలో అక్రమ మైనింగ్ పై పర్యవేక్షణ కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. కాబట్టి పోలీస్, ఇరిగేషన్, రవాణా శాఖల అధికారులు సమన్వయం చేసుకొని అక్రమ మైనింగ్ రవాణాను అరికట్టేందుకు సీసీ కెమెరాల అమర్చుటకు కీలకమైన ప్రాంతాలను గుర్తించి మైనింగ్ శాఖకు నివేదించాలని సూచించారు. ఈ సమావేశంలో మైనింగ్ శాఖ ఏడి గోవిందరాజులు, ఆర్ ఐ సురేఖ, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, సిఐ క ృష?య్య, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు

## సర్పంచ్, వార్డు మెంబర్లకు సన్మానం



**మల్హర్ జనవరి 02(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం మల్లారం గ్రామ పంచాయతీ లో నూతనంగా గెలుపొందిన వార్డ్ మెంబెర్స్ లను మరియు సర్పంచ్ మేకల రాజయ్య,ని అఖిల భారత యాదవ సంఘము కాటారం డివిజన్ కమిటీ సభ్యులైన అధ్యక్షులు ఆత్మకూరి స్వామి యాదవ్, సీనియర్ నాయ కులు యాదండ్ల రామన్న యాదవ్. ప్రధాన కార్యదర్శి బోయిని రాజయ్య యాదవ్,మెరుగు రాజయ్య యాదవ్. ఉపాధ్యక్షులు కొండారి చిన్నమల్లు యాదవ్, మల్లారం గ్రామ అధ్యక్షులు వేముల శేషు యాదవ్. మరియు ప్రధాన కార్యదర్శి సింగనవేన సమ్మయ్య యాదవ్. కార్యదర్శి పర్శవేనా చిన్న రాజయ్య యాదవ్, కోశాధికారి మేకల హరీష్ యాదవ్, అలాగే సర్పంచ్ మేకల రాజయ్య యాదవ్,. వార్డ్ మెంబెర్స్ కట్టేకోళ్ల కిరణ్ యాదవ్, దేనావేన దేవేందర్ యాదవ్. మేకల రాజకుమార్ యాదవ్ సభ్యులు సంతోష్ యాదవ్,మేకల సంతోష్ యాదవ్, మేకల హరీష్ యాదవ్, వేముల సంపత్ యాదవ్, వేముల చంద్రయ్య యాదవ్, వేల్పుల రవి యాదవ్, వేముల ఓదెలు యాదవ్, పర్శవేనా రామ చంద్రం యాదవ్, మేకల ఎర్ర రాజయ్య యాదవ్, మేకల కొమురయ్య యాదవ్. మొగిలి రాయమల్లు, మొగిలి గట్టయ్య గార్లు పాల్గొని నూతన అభ్యర్థులను అభినందించడం జరిగింది.

# వ్యవసాయ డిగ్రీ కళాశాలకు పక్కా భవనం నిర్మించాలి

**జిల్లా నుంచి తరలిపోయే ప్రమాదంలో వ్యవసాయ కళాశాల**

**2022లో మంజూరైన కళాశాలలో పడకేసిన సౌకర్యాలు**

**పేద విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేస్తున్న వైనం**

**బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్**







**వనపర్తి ప్రతినిధి, జనవరి 2 (నినాదం):** వనపర్తి జిల్లాకు మంజూరైన వ్యవసాయ మహిళ డిగ్రీ కళాశాలకు పక్కా భవనం నిర్మించాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని పెద్దగూడెం గ్రామ శివారులో గల వ్యవసాయ మహిళ డిగ్రీ కళాశాలను ఆయన సందర్శించి సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ గురుకుల సొసైటీ ఆధ్వర్యంలో జిల్లాలో కొనసాగుతున్న వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాలలో సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అనే చందంగా మారాయని అన్నారు. 2022లో రాష్ట్రంలో రెండు కళాశాలలు మంజూరు కాగా ఒకటి కరీంనగర్, మరొకటి వనపర్తికి మంజూరు కావడం జరిగిందని, ఏ విద్య సంస్థకైనా సంవత్సరాలు గడిచే కొద్దీ సదుపాయాలు మెరుగు పడతాయని, కానీ జిల్లాకు మంజూరైన కళాశాల విషయంలో మాత్రం సౌకర్యాలు మెరుగు పరచకపోగా కళాశాలనే జిల్లా నుంచి తరలిపోయే ప్రమాదం వాటిల్లుతుందని అన్నారు.

బీసీ గురుకుల సొసైటీలో కొనసాగుతున్న ఈ కళాశాలలో 80 శాతం సీట్లు బిసి విద్యార్థులకు, మిగతా 20 శాతం సీట్లు ఎస్సీ, ఎస్టీ, ఇతర వర్గాల విద్యార్థులకు అందుబాటులో ఉంటాయని, ఇప్పటికి 336 మంది విద్యార్థులు ఇక్కడ విద్యను అభ్యసిస్తున్నారని అన్నారు. ఇటీవల కేటాయించిన మొదటి సంవత్సరం సీట్లలో హైదరాబాద్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చర్ యూనివర్సిటీతో ఒప్పందం చేసుకొని కేటాయించడం జరిగిందన్నారు. అక్రిడిటేషన్ సమస్య ఉండటం వల్ల విద్యార్థులకు పిజి చేయడానికి, చదివిన చదువుకు గుర్తింపు లేకుండా ఉంటుందని కారణంతో అధికారులు యూనివర్సిటీతో ఒప్పందం చేసుకోవడం జరిగిందన్నారు. ఇక్కడ ఉచిత విద్య అభ్యసిస్తున్న విద్యార్థులు పాలెం, హైదరాబాద్ యూనివర్సిటీలో చదవాలంటే ఏడాదికి లక్ష రూపాయల ఆర్థిక భారం పడుతుందని, ఈవిధంగా బీసీ విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేయాలనే కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. జిల్లాలో ఉన్న నాయకులు ఈ కళాశాలపై ఎందుకు శ్రద్ధ తీసుకోవడం లేదని, అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే, తూడి మేఘారెడ్డి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి ఇలా మహామహులు ఉన్నప్పటికీ కళాశాల తరలిపోయే ప్రమాదం ఉందన్న సోయి మరిచారా అని ఆయన ప్రశ్నించారు. ఇటీవల గత రెండు నెలల క్రిందట గోపాల్ పేట మండలం పొలికేపాడు గ్రామంలో 40 ఎకరాల స్థలాన్ని కలెక్టర్ కేటాయించినట్లు తెలుస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చదివిన వనపర్తిలో ప్రభుత్వ కళాశాలలకు సొంత భవనం ఎందుకు నిర్మించలేకపోతున్నారని, కోళ్ల షెడ్డులో కొనసాగుతున్న కళాశాలలో విద్యార్థులు విష సర్పాలకు భయపడుతూ బిక్కుబిక్కుమంటూ విద్యను కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే కళాశాలను సందర్శించి పక్కాభవనం నిర్మించాలని, అలా చేస్తేనే కళాశాల ఇక్కడి నుంచి తరలిపోకుండా ఉంటుందని, లేని పక్షంలో బీసీ పొలిటికల్ జెఎసి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పొలిటికల్ జెఎసి నాయకులు దేవర శివ, అంజన్న యాదవ్, ధర్మేంద్ర సాగర్, రాఘవేందర్ గౌడ్, అస్కని రమేష్, చెలిమిల్ల రామన్ గౌడ్, రమేష్ గౌడ్, కురుమూర్తి, గౌతమ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు

## దేశ రాజకీయాలలో కీలక పాత్ర పోషించిన వ్యక్తి ఏబీ బర్ధన్




### సిపిఐ జిల్లా కార్యదర్శి కె.విజయరాములు


**వనపర్తి ప్రతినిధి, జనవరి 2 (నినాదం):** దేశ రాజకీయాలలో సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఏబీ బర్ధన్ కీలకపాత్ర పోషించారని సిపిఐ జిల్లా కార్యదర్శి కే. విజయ రాములు కొనియాడారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో ఏబీ బర్ధన్ వర్ధంతి, సిపిఐ వనపర్తి జిల్లా మాజీ కార్యదర్శి డి.చంద్రయ్య వర్ధంతులను సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సిపిఐ పట్టణ కార్యదర్శి జె.రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారి పోరాటాలు, త్యాగాలను స్మరించుకున్నారు. ఏబీ బర్ధన్ 15 ఏళ్లకే కమ్యూనిజం వైపు ఆకర్షితులయ్యారని, 1940లో ఏఐఎస్ఎఫ్ నుంచి నాగపూర్ విశ్వవిద్యాలయం స్టూడెంట్ యూనియన్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారన్నారు. ఆల్ ఇండియా కార్మిక సంఘ నేతగా వస్త్ర రైల్వే వైద్య రక్షణ కార్మిక సంఘాలలో కలిసి పనిచేశారన్నారు. 1957లో మహారాష్ట్ర నాగపూర్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన చరిత్ర ఆయనదన్నారు. 1996 నుంచి 2012 వరకు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా దేశ రాజకీయాల్లో ఆయన పోషించిన పాత్ర చరిత్రలో చెరిగిపోనిదన్నారు. బిజెపి అద్వానీ రథయాత్రకు వ్యతిరేక ప్రచారం చేసి అందరి ద ృష్టిని ఆకర్షించిన ఘనత అయనదన్నారు. దేశంలో త ృతీయ ఫ్రంట్,యునైటెడ్ ప్రోగ్రెసివ్ ఫ్రంట్ ప్రభుత్వం ఏర్పాటుకు ఆయన చూపిన చొరవ దేశ రాజకీయాలనే మలుపు తిప్పిందన్నారు. అంత ఉన్నత స్థానంలో ఉన్న ఆయన నిరాడంబర జీవితం గడిపి ఆదర్శప్రాయంగా నిలిచారన్నారు. ఆయన చనిపోయిన గదిలో కొన్ని బట్టలు, పుస్తకాలు, కొద్ది డబ్బులు మాత్రమే లభించడం ఆయన నిరాడంబర జీవితానికి అద్దం పట్టాయన్నారు. సమ సమాజం కోసం, పేదల అభివ ృద్ధి సంక్షేమం కోసం ఆయన సాగించిన పోరాటాలు చిరకాలం గుర్తుండిపోతాయన్నారు. ఆయన ఆశయ సాధనకు సమిష్టిగా క ృషి చేయాలని విజయ రాములు పిలుపునిచ్చారు. సిపిఐ వనపర్తి జిల్లా కార్యదర్శిగా డి.చంద్రయ్య తన పనితీరుతో వనపర్తి జిల్లాలో చెరగని ముద్ర వేశారన్నారు. పేదలకు ఎక్కడ సమస్య ఉన్న ఆయన ప్రత్యక్షమై పోరాడి న్యాయం చేశారన్నారు. తాపీ కూలిగా జీవితం ప్రారంభించి మేస్త్రిగా ఎదిగి జిల్లా కార్యదర్శిగా, సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎదిగారని, డి.చంద్రయ్య సూర్తితో ప్రజల కోసం పనిచేయాలన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, జె.చంద్రయ్య, శ్రీరామ్, సిపిఐ పట్టణ కార్యదర్శి జె.రమేష్, కేతేపల్లి ఉపసర్పంచ్ క ృష?వేణి, గంధం నాగరాజు, గోపాల క ృష?, ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వంశీ, లక్ష్మీనారాయణ, ఎన్ఎఫ్ఐ డబ్ల్యు పట్టణ కన్వీనర్ జయమ్మ, జ్యోతి, క ృష?, రవి, రాములు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి మాజీ మంత్రి భరోసా



**వనపర్తి ప్రతినిధి, జనవరి 2 (నినాదం):** వనపర్తి మండలం చందాపూర్ గ్రామానికి చెందిన బీఅర్ఏస్ పార్టీ కార్యకర్త పుల్లరి తిమ్మయ్య గత 3 రోజుల క్రితం గుండె పోటుతో మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శుక్రవారం వారి నివాసానికి వెళ్లి మ ృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసి వారికి మనో ధైర్యాన్ని ఇచ్చారు. మాజీ మంత్రి వెంట బీఆర్ఎస్ నాయకులు ఉస్మాన్, డేగ మహేష్ రెడ్డి, చిట్యాల రాము, కురుమూర్తి, చోటు, మాజీ సర్పంచ్ చిన్నారెడ్డి, గ్రామ సర్పంచ్ నిర్మల మహేందర్, గ్రామ ఉపసర్పంచ్ నరేందర్, గ్రామ అధ్యక్షుడు నాగరాజు, గ్రామ వార్డు నెంబర్ శ్యామ్ యాదవ్, మల్లయ్య,చిన్న రాములు, క ృష?య్య తదితరులు ఉన్నారు.

## వార్డు వారీగా ఓటర్ల జాబితా విడుదల



### మున్సిపాలిటీ కార్యాలయంలో ప్రదర్శన

**కోదాడ/నినాదం:** మున్సిపాలిటీ పరిధిలోని 35 వార్డులకు సంబంధించిన ఓటర్ల జాబితాను ఎన్నికల అధికారులు శుక్రవారం విడుదల చేశారు. ఈ జాబితా ప్రకారం మున్సిపాలిటీలో మొత్తం 58,601 మంది ఓటర్లు ఉన్నట్లు అధికారికంగా వెల్లడైంది. వీరిలో 28,069 మంది పురుష ఓటర్లు, 30,520 మంది మహిళా ఓటర్లు, అలాగే ఇతరులు 12 మంది ఉన్నారు. పురుష ఓటర్లతో పోలిస్తే మహిళా ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉండడం గమనార్హంగా మారింది. వార్డు వారీగా ఓటర్ల సంఖ్యను పరిశీలిస్తే, 18వ వార్డులో అత్యధికంగా 2,378 మంది ఓటర్లు నమోదు కాగా, 31, 32, 19వ వార్డులలో కూడా ఓటర్ల సంఖ్య గణనీయంగా ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. మరోవైపు 16వ వార్డులో 1,298 మంది ఓటర్లతో అతి తక్కువ సంఖ్య నమోదైంది. కొన్ని వార్డుల్లో పురుషులు–మహిళలు దాదాపు సమాన సంఖ్యలో ఉండగా, మరికొన్ని వార్డుల్లో మహిళా ఓటర్లు స్పష్టంగా అధికంగా ఉన్నారు. ఈ ఓటర్ల పంపిణీ రానున్న మున్సిపల్ ఎన్నికల్లో రాజకీయ పార్టీల వ్యూహాలకు కీలకంగా మారనుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, 35 వార్డులకు సంబంధించిన పూర్తి ఓటర్ల లిస్టును మున్సిపాలిటీ కార్యాలయ డిస్ప్లే బోర్డు వద్ద ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు తమ పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో మరోసారి పరిశీలించుకోవాలని, ఏవైనా తప్పులు, సవరణలు లేదా అభ్యంతరాలు ఉంటే సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ ఓటర్ల జాబితా ఆధారంగా ఎన్నికల ఏర్పాట్లు, పోలింగ్ కేంద్రాల నిర్వహణతో పాటు ఇతర ముందస్తు చర్యలు చేపడతామని అధికారులు తెలిపారు. రానున్న ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.


## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి





**వనపర్తి ప్రతినిధి, జనవరి 2 (నినాదం):** పెబ్బేరు పట్టణానికి చెందిన నరేందర్ రెడ్డి గత వారం రోజుల క్రితం ఆకస్మికంగా మరణించారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శుక్రవారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదే పట్టణానికి చెందిన మురళీధర్ రెడ్డి, బోయ బాలరాము ఆరోగ్యం బాగలేనందున వారి నివాసాలకు వెళ్లి నిరంజన్ రెడ్డి పరామర్శించారు. మాజీ మంత్రి వెంట పట్టణ, మండల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## జ్యూవెలరీ షాప్‌లో చోరీకి విఫల యత్నం



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 2 (నినాదం) :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని 3 వ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సుభాష్ నగర్ రైతు బజార్ వద్ద శ్రీ గణేష్ జ్యువెలరీ షాప్ లో చోరీకి విఫల యత్నం జరిగింది. శుక్రవారం తెల్లవారుజామున సుమారు మూడు గంటల ప్రాంతంలో కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు జువెలరీ షాప్ లో దొంగతనం చేయుటకు ప్రయత్నించారు. స్థానిక త్రీ టౌన్ బ్లూ కోట్ కానిస్టేబుల్ షట్టర్ ఓపెన్ ఉండడం గమనించి అటువైపు వెళ్లగా ముగ్గురు దొంగలు పారిపోయారు. షాపు యజమాని వెంకటేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ హరిబాబు తెలిపారు.